# NSS Special Camp Organized at six nearby Villages

# Day 2

తేది:03.03.2020

ద్రావిడ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ప్రత్యేక క్యాంపుల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం కార్యక్రమాలను కొనసాగించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, యూనిట్ – 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎస్.చిన్నరెడ్డయ్య ఆధ్వర్యంలో యామగానిపల్లెలో, యూనిట్–2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వి.గోపాల్ ఆధ్వర్యంలో కుప్పిగానిపల్లె  గ్రామంలో, యూనిట్–3, యూనిట్–4 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.డి.శ్రీప్రియ ఆధ్వర్యంలో కనమనపల్లె గ్రామంలో, యూనిట్–5 ప్రోగ్రామ్ ఆపీసర్ డా.ఎమ్.సి.కేశవమూర్తి ఆధ్వర్యంలో అగరం గ్రామంలో, యూనిట్–6 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వి.మెర్సీజ్యోతి ఆధ్వర్యంలో జ్యోగిండ్లు గ్రామంలో ప్రత్యేక క్యాంపులను కొనసాగించారు.

ఈ క్యాంపులో ఒక్కొక్క యూనిట్‌కు 50 మంది విద్యార్థులు చొప్పున 6 యూనిట్లలో 300 మంది పాల్గొని గ్రామాల్లో పారిశుధ్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత వంటి వాటిపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థులకు మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వాడడం వలన రోగాల బారిన పడకుండా వుండవచ్చని తెలిపారు. అదేవిధంగా డ్రైనేజీ కాలువల్లో నీరు నిల్వ వుండకుండా శుభ్రం చేయించాలన్నారు. ముఖ్యంగా దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా మురికిగుంటలు మూసివేయాలన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు వ్యక్తిత్వ వికాసంపై తరగతులను చేపట్టారు. వారం రోజుల పాటు జరిగే ఈ ప్రత్యేక క్యాంపులో రోజుకొక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఎస్.చిన్నరెడ్డెయ్య తెలిపారు.




NATIONAL SERVICE SCH
DRAVIDIAN UNIVE
SPECIAL CA
NSS UNIT -






NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426, Chittoor Dist, AP
SPECIAL CAMP


AL SERVICE SCHEM
VIDIAN UNIVERSITY
vanam, Kuppam - 517 426, Chittoor Dist., AP
PECIAL CAMP


NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
SPECIAL CAMP
NSS UNIT - III


NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
SPECIAL CAMP
NSS UNIT - III




NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
SPECIAL CAMP
NSS UNIT - IV


NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
2020-3-3 13:25